ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -115 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 12 ఆగస్టు 2026



# 15శాతం వృద్ధిరేటు సాధించాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు**

**వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ -ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి**



**అమరావతిఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని మిగతా 2లో.



# పార్లమెంట్ బయట పోటాపోటీ నిరసనలు..

**అమిత్ షా వివరణకు ప్రతిపక్షం పట్టు**
**మకర ద్వారం వద్ద ఎన్‌డీయే, విపక్షం నిరసనలు**
**ఝార్ఖండ్ అంశంపై విపక్షాన్ని ఎన్‌డీయే నిలదీత**
**అమిత్ షా సభకు రావాలని విపక్షాల డిమాండ్**
**రాహుల్ గాంధీది ద్వంద్వ వైఖరి అంటూ బీజేపీ ఆరోపణలు**
**ఢిల్లీలో పోలీసు చర్యపై షా వివరణకు విపక్షాల పట్టు**
**ఇరు వర్గాలు వెనక్కి తగ్గకపోవడంతో ప్రతిష్ఠంభన**



**న్యూఢిల్లీ,ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
పార్లమెంట్ మకర ద్వారం వద్ద అధికార, ప్రతిపక్ష ఎంపీలు పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనపై విపక్షం ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని ఎన్‌డీయే ఆరోపించింది. మిగతా 2లో.

# 73 లక్షల ఓట్లు పోయినట్టే

## తెలంగాణలో ఎస్‌ఐఆర్ ప్రక్రియ పూర్తి..

**తెలంగాణలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ప్రాథమిక అంచనా**
**ఇప్పటి వరకు 2.64 కోట్ల ఎస్‌ఐఆర్ ఫామ్ ల డిజిటలైజేషన్ పూర్తి**
**జాడ తెలియని ఓటర్ల సంఖ్య 11.25 లక్షలు**



**హైదరాబాద్ ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ భారీ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు. సేకరించిన మిగతా 2లో.

## జనగణమన తరహాలో వందేమాతరం చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



2లో.

# త్వరలో రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లు..

## ఫీల్డ్ ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**రూ.10, రూ.20 పాలిమర్ నోట్ల క్షేత్రస్థాయి ప్రయోగాలకు కేంద్రం ఆమోదం**
**ప్రయోగాత్మకంగా వంద కోట్ల చొప్పున నోట్లను జారీ చేయనున్న ఆర్‌బీఐ**
**ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లతో పాటే ఇవి కూడా చెలామణి**
**కాగితపు నోట్ల కంటే ఎక్కువ కాలం మన్నడమే పాలిమర్ నోట్ల ప్రత్యేకత**
**జారీకి పట్టే సమయం, ఖర్చుపై ఇంకా స్పష్టత లేదని వెల్లడి**



2లో.

# భారీ పెట్టుబడులే లక్ష్యం

## డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'..

**అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎంఆదేశం**
**గతేడాది సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం**
**వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక**
**హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష**
**రద్దీకి అనుగుణంగా కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం**



**హైదరాబాద్ ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు.గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఏపీలో సోషల్ మీడియా కార్యకర్తలకు కూటమి పార్టీల హెచ్చరిక

**మిత్రపక్ష నేతలను విమర్శిస్తున్న ఫేక్ అకౌంట్లపై కూటమి దృష్టి**
**వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ**
**సంయమనం పాటిస్తూ.. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని సూచన**



**అమరావతిఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్‌లోని అధికార ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు తమ సోషల్ మీడియా కార్యకర్తలకు, అభిమానులకు కీలక ఆదేశాలు జారీ చేశాయి. మిత్రపక్షాల నాయకులను గానీ, వారి కుటుంబ సభ్యులను గానీ లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు, విద్వేషపూరిత ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు మిగతా 2లో.

# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు తొలగిన అడ్డంకులు

**భూసేకరణపై దాఖలైన పిటిషన్లు కొట్టివేత**




**అమరావతి,ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
ఏపీ రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు అడ్డంకులు తొలగాయి. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను అనుసరించలేదని.. భూసేకరణ నోటిఫికేషన్, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని పలువురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం తరఫున మిగతా 2లో.

# ఘోర రోడ్డు ప్రమాదం

**సంగారెడ్డి జిల్లాలో ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి**

**మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం**

**సంగారెడ్డి,ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మిగతా 2లో.



# ఆక్వా రంగానికి 'పవర్' ఊరట

**: పాలకొల్లు సభలో జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు నిప్పులు**
**ఆక్వారంగానికి రూ. 1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీ జీవోను విడుదల చేసిన అచ్చెన్న**
**ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక అని వ్యాఖ్య**
**జగన్ చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు**

**పాలకొల్లు ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వెంటిలేటర్‌పై పడేసిన వాళ్లకు, తాడేపల్లి ప్యాలెస్ దాటని మాజీ సీఎం జగన్‌కు ఆక్వా రైతుల కష్టాల గురించి మాట్లాడే హక్కే లేదంటూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీతో ప్రజలు జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు.



మిగతా 2లో.

# 15శాతం వృద్ధిరేటు సాధించాలి

**మొదటిపేజీ తరువాయి**

దిశానిర్దేశర చేశారు. నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

**ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్**

**అధికారులు, ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలి**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి**

**వివిధ శాఖల అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**

: ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్‌వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని.. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావంపై క్షేత్రస్థాయి పరిశీలన

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం ఆగస్ట్11( రిపబ్లిక్ న్యూస్) :** సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి పాలడుగు సత్యనారాయణతో పాటు శాస్త్రవేత్తల బృందం అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు రైతు సేవా కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నాయని కేశవ్ చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ నుంచి క్షేత్రస్థాయి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

--------



# పార్లమెంట్ బయట పోటాపోటీ నిరసనలు..

**మొదటిపేజీ తరువాయి**

పార్లమెంట్ కార్యకలాపాలను అడ్డుకుంటోందని విమర్శించింది. మరోవైపు ఢిల్లీలో గత నెల విద్యార్థులపై పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో సమాధానం చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది.

ఎన్డీయే ఎంపీలు రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని నినాదాలు చేశారు. అమిత్ షా సమాధానంపై చర్చకు రావాలని, పారిపోవద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఝార్ఖండ్‌లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేసినా రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. ఝార్ఖండ్ ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న విషయాన్ని ప్రస్తావించారు.మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు అమిత్ షా సభకు రావాలంటూ నినాదాలు చేశారు. జులై 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసనపై జరిగిన పోలీసు చర్యకు బాధ్యత ఎవరిదో హోంమంత్రి స్వయంగా వివరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెబుతున్నా.. అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాల్సిందేనని పట్టుబట్టారు.

ఝార్ఖండ్‌లో పరీక్షల్లో అవకతవకలను నిరసిస్తూ విద్యార్థులు రాంచీలో అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీలు, వాటర్ క్యాన్లు ప్రయోగించారు. దీనిపై రాహుల్ గాంధీ ఇప్పటికే స్పందించారు. విద్యార్థులపై బలప్రయోగం సరికాదని, శాంతియుత నిరసనకు వారికి హక్కు ఉందని అన్నారు. చర్చల ద్వారా సమస్య పరిష్కరించాలని ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కోరారు.

అయితే రాహుల్ గాంధీ విద్యార్థుల అంశాల్లో ఆచితూచి స్పందిస్తున్నారని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ ఆరోపించారు. ఝార్ఖండ్‌లో జరిగిన ఘటనపై ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా కూడా ఇదే అంశాన్ని లేవనెత్తారు. విద్యార్థులపై లాఠీచార్జికి ఎవరు ఆదేశించారో చెప్పాలని ప్రశ్నించారు.

మరోవైపు అమిత్ షా పార్లమెంట్‌లో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం స్పష్టం చేసింది. సభ సజావుగా జరిగేందుకు ప్రతిపక్షం సహకరించాలని కోరింది. అయినా ఇరు వర్గాలు తమ డిమాండ్లపై వెనక్కి తగ్గకపోవడంతో పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది.

# ఆక్వా రంగానికి 'పవర్' ఊరట

**మొదటిపేజీ తరువాయి**

సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి ఊపిరి పోస్తూ రూ.1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన జీవోను మంత్రి విడుదల చేశారు.

పాలకొల్లులో ఆక్వా రైతులు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, అసెంబ్లీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజులతో కలిసి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆక్వారంగం అనేది సీఎం చంద్రబాబు నాయుడి మానసపుత్రిక అని అభివర్ణించిన ఆయన, ఐదు కోట్ల ఆంధ్రులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం వల్లనే చంద్రబాబు వంటి దార్శనిక నేత దక్కారని కొనియాడారు. 2019లో ప్రజలు ఆవేశపడి దోపిడీదారులకు అధికారం కట్టబెట్టడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఐదేళ్లపాటు తీవ్ర ఐసీయూ స్థితిలోకి వెళ్లిందని, నాటి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు జగన్ ప్రతి చిన్న విషయాన్నీ సమస్యగా చిత్రీకరించే చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎంతటి నిధుల కొరత ఉన్నప్పటికీ ఆక్వా రైతులను ఆదుకోవాలనే ఏకైక సంకల్పంతో ఈ భారీ విద్యుత్ సబ్సిడీని సకాలంలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీతో పాటు, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను సైతం ఈ 26 నెలల స్వల్ప వ్యవధిలోనే నెరవేర్చామని గర్వంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ సాయంతో ఏపీ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని, రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మారుస్తూ 'బ్లూ ఎకానమీ' దిశగా ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నామని చెప్పారు.



గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఆక్వా విద్యుత్ సబ్సిడీకి కేవలం రూ.724 కోట్లు ఖర్చు చేస్తే, మన కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే విద్యుత్ సబ్సిడీ కోసం రూ.1,150 కోట్లు కేటాయించి రైతుల పట్ల మనకున్న కట్టుబాటును చాటుకుందన్నారు..2014-19 మధ్య ఆక్వా రంగంలో సాధించిన వృద్ధిని మళ్లీ పునరుద్ధరించి, సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ ఎకానమిలో దేశానికే ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుంది. ఆగస్టు 12 నాటికి 26 నెలలు పూర్తి చేసుకుంటున్న మన కూటమి ప్రభుత్వం, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చింది. రూ.4 వేల వరకు పెన్షన్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల సాయం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకారులు మరియు ఆటో డ్రైవర్లకు రూ.20 వేల ఆర్థిక లబ్ది అందిస్తూ ప్రజా సంక్షేమంలో రికార్డు సృష్టించాం అన్నారు.. గత పాలనలో వెంటిలేటర్‌పైకి వెళ్లిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్రమంగా దారిన తెస్తూ, సకాలంలో జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నాం.అంతర్జాతీయ మార్కెట్ సవాళ్లు, అమెరికా విధించిన టారిఫ్‌లు, రొయ్యల ధరలు పడిపోవడం వంటి సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోలేదు. రైతులను, పారిశ్రామిక వేత్తలను నేరుగా ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రుల ముందు కూర్చోబెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేశాం. ఆక్వా ఫీడ్ ధరలను ఇష్టానుసారంగా పెంచకుండా నియంత్రించేందుకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. గతంలో వైకాపా ప్రభుత్వం తొలగించిన ట్రాన్స్‌ఫార్మర్ల సబ్సిడీ భారాన్ని, విస్మరించిన ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులకు రూ.27 కోట్ల బకాయిలు చెల్లించి మరీ మళ్లీ గాడిలో పెడుతున్నాం. సాగునీటి రంగానికి గతంలో రూ.57 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రమిస్తోంది. చేసిన మంచిని ప్రజలకు వివరించడం, ఆధారాల్లేకుండా వైకాపా చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం మన బాధ్యత. రాష్ట్ర అభివృద్ధిలో మళ్లీ ఎలాంటి వెనకడుగు వేయకుండా, ఆక్వా రంగాన్ని కాపాడి, రైతులకు అండగా నిలుస్తున్న మన పనిచేసే కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరియు ఆక్వా సోదరులు పరిపూర్ణ ఆశీస్సులు అందించాలని కోరుతున్నానని మంత్రి అన్నారు.

------------------

# జనగణమన తరహాలో వందేమాతరం

## చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్ట్11( రిపబ్లిక్ న్యూస్) :** భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది. ÷రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# భారీ పెట్టుబడులే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసేకరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు.హైదరాబాద్ మెట్రోలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.

# 73 లక్షల ఓట్లు పోయినట్టే

**మొదటిపేజీ తరువాయి**

సమాచారంలో ఇప్పటి వరకు దాదాపు 2.64 కోట్ల ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయగా, నమోదు ప్రక్రియ 78.30 శాతానికి చేరింది. అయితే ఈ నమోదు సరళిని గమనిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ఓటర్ల జాబితా స్వరూపమే మారిపోనుందని స్పష్టమవుతోంది.

మరోవైపు, క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులకు సవాలుగా మారిన అనేక అంశాలు వెలుగుచూశాయి. మొత్తం 73.39 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలను (21.70 శాతం) వివిధ కారణాల వల్ల సేకరించలేకపోయినట్లు అధికారులు 'అన్‌కలెక్టబుల్'గా వర్గీకరించారు. ఇందులో అత్యధికంగా 45.18 లక్షల మంది ఓటర్లు తమ నివాస ప్రాంతాల నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు గుర్తించగా, 9.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు నమోదైంది. మరో 11.25 లక్షల మంది అసలు జాడ తెలక అడ్రస్ దొరకని స్థితిలో ఉండగా, 6.70 లక్షల మందికిపైగా ఇప్పటికే వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా నమోదై ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఈ భారీ వ్యత్యాసాలు, వలసల గణాంకాల నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఊహించని పెద్ద మార్పులు చోటుచేసుకోనున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# త్వరలో రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లు..

**న్యూఢిల్లీ,ఆగస్ట్11( రిపబ్లిక్ న్యూస్) :**

దేశంలో త్వరలో పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్‌లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీ చేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు.భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం-1934'లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీ చేసే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అందువల్ల, వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు, దీనికి ఎంత ఖర్చవుతుంది అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు తొలగిన అడ్డంకులు

**మొదటిపేజీ తరువాయి**

ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పక్రియను అడ్డుకోలేమని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఏపీలో సోషల్ మీడియా కార్యకర్తలకు కూటమి పార్టీల హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి**

తప్పవని సంయుక్తంగా హెచ్చరించాయి. ఈ మేరకు 'ఎన్డీఏ సోషల్ మీడియా కోఆర్డినేషన్ కమిటీ' పేరుతో ఒక బహిరంగ ప్రకటనను విడుదల చేశాయి.గత కొంతకాలంగా కూటమి పార్టీల మద్దతుదారుల ముసుగులో కొన్ని నకిలీ ఖాతాలు సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్నాయని, వీటి వెనుక వైసీపీ శ్రేణుల హస్తం ఉందని కూటమి నాయకత్వం గుర్తించింది. తెలుగుదేశం కార్యకర్తగా నటిస్తూ పవన్ కల్యాణ్‌పై, జనసేన అభిమాని ముసుగులో చంద్రబాబుపై విమర్శలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ప్రకటనలో వివరించారు. ఇటువంటి చర్యల వల్ల అసలైన కార్యకర్తలు ఆవేశానికి లోనై ఒకరినొకరు విమర్శించుకుంటూ, తద్వారా కూటమి ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ తరహా కుట్రలను తిప్పికొట్టేందుకు అసలైన కార్యకర్తలు, అభిమానులు అత్యంత సంయమనం పాటించాలని మూడు పార్టీల నాయకత్వం కోరింది. సోషల్ మీడియాలో ఏవైనా అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే, వెంటనే స్పందించకుండా సంబంధిత పార్టీల సమన్వయకర్తల దృష్టికి తీసుకురావాలని సూచించింది. ఇకపై మిత్రపక్షాలపై గానీ, నాయకులపై గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత దాడులు, మితిమీరిన విమర్శలు చేయరాదని స్పష్టం చేసింది.

# కురుబ సంఘాలన్నీ ఏకం కావాలి

**“ఒకే కులం.. ఒకే సంఘం“ నినాదంతో యువత డిమాండ్.. -పదవుల్లో ఉన్నవారు.. తప్పుకోవాలి**

**స్వచ్ఛందంగా .. కొత్తవారికి అవకాశం కల్పించాలి -కురుబ యువత ఆధ్వర్యంలో నాయకుల డిమాండ్**







**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న కురుబ సంఘాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఒకే సంఘాన్ని ఏర్పాటు చేయాలని కురుబ యువత డిమాండ్ చేసింది. “ఒకే కులం.. ఒకే సంఘం“ నినాదంతో కురుబ యువత ఆధ్వర్యంలో అనంతపురం ప్రెస్‌క్లబ్ నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుబల ఐక్యత వర్ధిల్లాలి, జై కురుబ అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా వసికిరి రమేష్, బండి పరశురాం, దేవరగుడి వేణుగోపాల్, పూజారి పెదయ్య తదితరులు మాట్లాడారు. కురుబ సంఘాన్ని నాలుగు, ఐదు సంఘాలుగా విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది సంఘం ప్రయోజనాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. గతంలో కురుబ సంఘానికి పునాదులు వేసి అభివృద్ధి పథంలో నడిపిన పెద్దల కృషిని గుర్తుచేశారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్, బీకే పార్థసారథి, మాజీ మేయర్ రాగే పరశురాం, బోరంపల్లి ఆంజనేయులు, సీపీఐ జగదీష్, సీనియర్ నాయకుడు వెంకటస్వామి తదితరులు సంఘ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. దశాబ్దాలుగా క్రమశిక్షణతో కొనసాగిన సంఘం ప్రస్తుతం విభజనకు గురికావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

వసికిరి రమేష్ మాట్లాడుతూ సంఘ పదవులు శాశ్వతం కాదని, పదవుల్లో కొనసాగుతున్న వారు కొత్తవారికి అవకాశం కల్పించాలని కోరారు. అవసరమైతే స్వచ్ఛందంగా తప్పుకుని ఎన్నికల ద్వారా కొత్త నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు సహకరించాలని సూచించారు. వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని, సంఘం ఐక్యతే తమ లక్ష్యమన్నారు. రాజకీయంగా ఎదగాలనుకునే వారు సంఘాన్ని ఉపయోగించుకోవద్దని పేర్కొన్నారు.

బండి పరశురాం మాట్లాడుతూ కురుబ సంఘంలో మీరే పదవుల్లో ఉంటే దవడ పగలగొడతాం అని హెచ్చరించారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ కురుబ సంఘాల్లో పదవుల్లో ఉన్నవారు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఒకే సంఘం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సభ్యత్వాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఓటర్లను నమోదు చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ద్వారా ఎవరికి వారు ఆ సంఘం అధ్యక్షుడినని ప్రకటించుకోవడాన్ని అంగీకరించబోమన్నారు. మూడు, నాలుగు సంఘాలు, వేర్వేరు అధ్యక్షులు ఉంటే కురుబ కులస్థుల వివిధ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో సంఘం పేరుతో వర్గపోరు కొనసాగితే సంఘం రాజకీయంగా నష్టపోతుందని పేర్కొన్నారు. అనంతపురంలో కురుబ కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించి అధ్యక్షుడిని ఎన్నుకోవాలని సూచించారు.

దేవరగుడి వేణుగోపాల్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు కురుబ కులస్తులకు గుర్తింపు ఇస్తున్నప్పటికీ సంఘం విషయంలో మాత్రం విభజన చోటుచేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వాలు మారినా కురుబ సంఘాన్ని బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఒకే సంఘం ఏర్పాటుకు తాము సహకరిస్తామని తెలిపారు. పూజారి పెదయ్య మాట్లాడుతూ సంఘాల మధ్య విభేదాల ప్రభావం సామాన్య కురుబ కులస్తుల సమస్యలపై పడుతోందన్నారు. ఒకే సంఘం, ఒకే అధ్యక్షుడు ఉంటే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యువతకు నాయకత్వంలో అవకాశం కల్పించాలని కోరారు. కురుబ కులస్తులకు ఎక్కడ అన్యాయం జరిగినా అండగా ఉంటామని, అయితే సంఘాన్ని విభజించే ప్రయత్నాలను మాత్రం అడ్డుకుంటామని నాయకులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న విభేదాలను పక్కనపెట్టి కురువ పెద్దలు, యువత, రాజకీయ పార్టీలకు చెందిన కురుబ నాయకులు ఒకే వేదికపైకి వచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంఘాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుల్లె లింగ ప్రసాద్, తుప్పటి హరీష్, బండి కాశి, బండి శ్రీనాథ్, వేణుగోపాల్, కోరే విశ్వనాథ్, పాముల రాజశేఖర్, కప్పల గమదగ్ని, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటాలి

**ఎమ్మెల్యే బండారు శ్రావణి -విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం**





**శింగనమల స్పోర్ట్స్, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. శింగనమల మండలం పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్2026 అండర్14 శింగనమల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీల్లో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, హాకీ, బాస్కెట్‌బాల్, జూడోతోపాటు లాంగ్‌జంప్, హైజంప్ తదితర అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు ఉత్సాహంగా సాగాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం శింగనమల ప్రాంతంలో క్రీడలపై ఉన్న ఆసక్తికి నిదర్శనమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచేలా అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అండగా నిలిచేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా సామగ్రి కిట్లను అందజేశారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేపు స్మశానవాటికల భూముల కేటాయింపు

**గ్రామాల వారీగా స్థలాల గుర్తింపు.. అధికారులతో సమీక్ష**



**మడకశిర రూరల్, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):** మడకశిర నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్మశానవాటికలకు అవసరమైన భూమిని గుర్తించి కేటాయించే ప్రక్రియను ఈ నెల 13న ప్రారంభించనున్నట్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బాలాజీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు (ఎంఆర్‌ఓలు), ఎంపీడీఓలు, వీఆర్‌ఓలు, పంచాయతీ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా స్మశానవాటికలకు అవసరమైన భూమి వివరాలను సేకరించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు స్మశానవాటిక సౌకర్యం అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. భూమి గుర్తింపు, కేటాయింపు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, నిర్ణీత ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా స్మశానవాటికల కోసం స్థలాల కేటాయింపునకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నాయకులు తెలిపారు.

# లక్ష్యసాధనలో బాలికలే ముందుండాలి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత**

**“బాలికే భవిష్యత్తు“ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్**





**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్):** బాలికలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదువుతూ సమాజంలో అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. బాలికల విద్యాభివృద్ధి, సాధికారత, రక్షణ, ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దిశానిర్దేశంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల పర్యవేక్షణలో పుట్టపర్తి సమీపంలోని మామిళ్లకుంట క్రాస్ వద్ద “బాలికే భవిష్యత్తు“ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాలికలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మంత్రి సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ అథ్లెట్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

**సోషల్ మీడియా వినియోగంలో బాలికలు అప్రమత్తం**

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విద్యార్థినులు జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. భారతదేశంలో మహిళలు ప్రాచీన కాలం నుంచి నేటి వరకు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇందుకు నిదర్శనమన్నారు. మహిళల రక్షణ, సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, “తల్లికి వందనం“ వంటి పథకాలతో పాటు స్థానిక సంస్థల నుంచి రాజ్యాంగ పదవుల వరకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. బాల్యవివాహాలను అడ్డుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎక్కడైనా బాల్యవివాహం జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 1098 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

సోషల్ మీడియా వినియోగంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని, చదువుకునే వయస్సులో అనవసర వ్యాపకాలకు ఆకర్షితులు కాకుండా విద్యపై దృష్టి సారించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.

**చదువుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలి**

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ బాలికలు ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో నిలిపివేయకుండా కనీసం డిగ్రీ వరకు ఉన్నత విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పదో తరగతి వరకు బాలికల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉన్నప్పటికీ ఆ తర్వాత చదువులు మానేస్తున్న వారి సంఖ్య పెరుగుతుండటం, బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఇప్పటివరకు జిల్లాలో 156 బాల్యవివాహాలను అడ్డుకున్నట్లు వెల్లడించారు. బాలికల చదువుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కోరారు.

**బాలికల రక్షణకు పోలీసు శాఖ అండగా ఉంటుంది**

జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పరిచయాలు, సోషల్ మీడియా, స్క్రీన్ల వినియోగం విషయంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 టోల్‌ఫ్రీ నంబర్‌ను వినియోగించుకోవాలని, ప్రతి సబ్‌డివిజన్‌లో ఐసీడీఎస్, న్యాయవ్యవస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాలికల రక్షణకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**మానసిక ప్రశాంతత కోసం పుస్తక పఠనం అలవర్చుకోవాలి**

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ప్రాచీన కాలం నుంచే ఉన్నత స్థానం ఉందని, మహిళలు, పురుషులు పరస్పరం పోటీ పడకుండా తమ ప్రతిభతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి మహిళ కూతురిగా, స్నేహితురాలిగా, కోడలిగా, తల్లిగా అనేక బాధ్యతలను నిర్వర్తిస్తోందని, అదే సమయంలో సమాజంలో తనను తాను సమానంగా భావిస్తూ స్వీయ గౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. విజయానికి గొప్పగా కలలు కనడం, కష్టపడి పనిచేయడం, సమాజంలో మార్పు కోసం ఎదురుచూడకుండా తామే మార్పుకు నాంది పలకడం అనే మూడు సూత్రాలను పాటించాలని బాలికలకు సూచించారు. మీరాకుమార్, కిరణ్‌బేడీ, ఆనందీ గోపాల్‌జోషి వంటి మహిళలు ఎన్నో సవాళ్లను అధిగమించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. చదువుతో పాటు సొంత ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మానసిక ప్రశాంతత కోసం పుస్తక పఠనం, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి మంచి అభిరుచులను పెంపొందించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడం ముఖ్యమని, తల్లిదండ్రుల బాధ్యతను మహిళలు కూడా సమానంగా స్వీకరించాలని అన్నారు. కార్యక్రమంలో డీఈఓ క్రిస్టప్ప, డీఆర్డీఏ పీడీ నరసయ్య, డీఎంహెచ్ఓ ఫైరోజా బేగం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి, డీసీపీఓ మహేష్, ఐసీడీఎస్, ఓఎస్సీ, చైల్డ్‌లైన్ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్‌లోరెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్‌ఎయిడ్ సీపీఆర్‌పై అవగాహన





**బనగానపల్లె ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ (కార్డియోపల్మనరీ రిససిటేషన్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్ చైర్మన్, ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ శ్రీ సైఫుల్లా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ట్రెజరర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ. అరుణకుమారి పాల్గొని సీపీఆర్ ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, ప్రాణాలను కాపాడటంలో ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ పాత్రను వివరించారు.9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో సరైన పద్ధతిలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీ హనుమంతు, ట్రెజరర్, ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసీ వైస్ చైర్మన్ శ్రీ పరమేశ్వరుడు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, దాదా ఖాజా పీర్, సీనియర్ టీచర్ జి. శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సీహెచ్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సైఫుల్లా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజల్లో ప్రాణ రక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ప్రిన్సిపాల్ రామలక్ష్మి ముఖ్య అతిథులకు, రెడ్‌క్రాస్ ప్రతినిధులకు, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న బియ్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు బియ్యం తగ్గింపు ధరల విక్రయ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ప్రజలపై నిత్యావసర సరుకుల ధరల భారాన్ని తగ్గించే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుందనీ తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందని మార్కెట్‌లో ధరలు పెరుగుతున్న సమయంలో సామాన్య ప్రజలకు కొంత ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని స్టీమ్ బియ్యం కిలో రూ.52, రా బియ్యం కిలో రూ.50కే అందుబాటులోకి తీసుకువస్తున్నాం అని రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు



బజార్లలో బియ్యం కౌంటర్లు, అలాగే 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా అందించేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యంగా మాటల్లో కాదు.. చేతల్లో సంక్షేమం అనే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రైతులకు మేలు చేయడంతో పాటు, వినియోగదారులపై ధరల భారం తగ్గించడం కూడా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, సామాన్య ప్రజలపై భారం తగ్గించడమే కూటమి



ప్రభుత్వ ధ్యేయం అన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ జ్యోతి రత్నకుమారి, డి టి వరప్రసాద్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, రేషన్ షాప్ డీలర్లు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# పాలకుల వైఫల్యాలపై తిరగబడుదాం

## ప్రజల హక్కుల కోసం పోరాటాల్లో భాగస్వాములు కావాలి: సీపీఐ నేతలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పాలకుల వైఫల్యాలపై ప్రజలు తిరగబడి పోరాడి హక్కులను సాధించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.
సీపీఐ దేశవ్యాప్త ప్రచార పాదయాత్రలో భాగంగా కర్నూలు నగరంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది. 38వ వార్డులోని మాస మసీద్, మామిదాలపాడు ప్రాంతాల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. నగర కార్యవర్గ సభ్యుడు వి. నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లెనిన్ బాబు, రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు.
దేశంలో 12 సంవత్సరాలుగా కొనసాగుతున్న బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగం




పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల ఇళ్ల స్థలం, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు, ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామని హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. పాలకుల వైఫల్యాలపై ప్రజలంతా ఐక్యంగా తిరగబడి, ప్రజల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
**కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి**
ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో జిల్లావ్యాప్తంగా రైతులు ఇప్పటివరకు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని సీపీఐ నేతలు పేర్కొన్నారు. దీంతో జిల్లాలో కరువు ఛాయలు అలుముకున్నాయని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు.
ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 18న సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో కర్నూలు నగరం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి. మహేష్, జి. చంద్రశేఖర్, డి. శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, అన్వర్, శ్రీకాంత్, ప్రభాకర్, ప్రసాద్, అశోక్, మునెమ్మ, ఆశాబేగం, ప్రజానాట్యమండలి నాయకులు డప్పు మాణిక్యం, శివ, బద్రి, మహేష్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

**నగరంలో పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం పెంపునకు ప్రత్యేక చర్యలు**
**పీపీపీ విధానంలో 37, సాధారణ నిధులతో 8 పార్కుల అభివృద్ధి**
**సీఎస్ఆర్ నిధులతో మరో 2 పార్కులు..**
**14 పార్కుల్లో ఆధునికీకరణ పనులు**
**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు పచ్చదనాన్ని మరింత పెంచేలా ఉద్యానవనాలను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఆయన పరిమళ నగర్‌లోని ఉద్యానవనాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ విధానంలో 37 పార్కులు, సాధారణ నిధులతో 8 పార్కులు, సీఎస్ఆర్ నిధులతో మరో 2 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అలాగే సాధారణ నిధులతో మరో 14



పార్కుల్లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.
ప్రజలకు మెరుగైన పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా పార్కులను తీర్చిదిద్దుతున్నామని కమిషనర్ తెలిపారు. ఉద్యానవనాల అభివృద్ధి, నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు.
అంతకుముందు సుంకేసుల రోడ్డులోని రాయల్ టవర్స్ వద్ద డ్రైనేజీ సమస్యను, గురు రాఘవేంద్ర నగర్‌లో తాగునీటి సమస్యను కమిషనర్ పరిశీలించారు. ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్





రెడ్డి, డీఈఈ కృష్ణలత, పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంమహాదానం.. మరొకరికి పునర్జన్మ

## కర్నూలు జీజీహెచ్‌లో ప్రపంచ అవయవదాన దినోత్సవ అవగాహన ర్యాలీ






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్)లో అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. "అవయవదానంమహాదానం", "మీ నిర్ణయంమరొకరికి జీవితం", "అవయవాలను దానం చేద్దాం.ప్రాణాలను కాపాడుదాం" వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహిస్తూ అవయవదానం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డా. చిట్టి నరసమ్మ, డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించి శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అవయవదానం ద్వారా ప్రాణాపాయంలో ఉన్న అనేక మంది రోగులకు కొత్త జీవితాన్ని అందించే అవకాశం ఉందని తెలిపారు. బ్రెయిన్ డెత్ అనంతరం కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వస్తే పలువురు రోగులకు పునర్జీవితం అందించవచ్చని యూరాలజీ విభాగాధిపతి డా. ముత్యశ్రీ, నెఫ్రాలజీ విభాగాధిపతి డా. సోమ అనంత్ పేర్కొన్నారు. అవయవదానం పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని వారు కోరారు.
కార్యక్రమంలో యూరాలజీ విభాగాధిపతి డా. ముత్యశ్రీ, నెఫ్రాలజీ విభాగాధిపతి డా. సోమ అనంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. పక్కి రెడ్డి, డా. శ్రీధర్ శర్మ, డా. రాజశేఖర్, డా. బాల రవితేజ, డా. మహేష్ నాయక్‌తో పాటు నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి నాణ్యత పరీక్షలకు అత్యాధునిక పోర్టబుల్ పరికరం

**కర్నూలు నగరంలో ఎక్కడైనా అక్కడికక్కడే నీటి పరీక్షలు**
**పోర్టబుల్ వాటర్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించిన కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**


నగర ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో భాగంగా కర్నూలు నగరపాలక సంస్థ అత్యాధునిక పోర్టబుల్ వాటర్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ చల్లా ఓబులేసు నూతన పరికరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ పరికరం ద్వారా ఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా నీటి నాణ్యతను పరీక్షించవచ్చన్నారు. ముఖ్యంగా నీటిలోని పీహెచ్ స్థాయి, టిడీఎస్, క్లోరిన్ మోతాదు, గారతనం తదితర అంశాలను వేగంగా పరీక్షించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పోర్టబుల్ పరికరం కావడంతో నగరంలోని ఏ వార్డు, వీధి, కాలనీతో పాటు అవసరమైతే ప్రజల ఇళ్ల వద్దకు సైతం తీసుకెళ్లి నీటి నమూనాలను అక్కడికక్కడే పరీక్షించవచ్చని తెలిపారు. పరీక్షల ఫలితాలను త్వరితగతిన తెలుసుకోవడం ద్వారా నీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఎక్కడైనా కలుషిత నీటి సమస్యను ప్రాథమిక దశలోనే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేందుకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించేందుకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో నాయకత్వ లక్షణాలు

## శకునాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత





**ఓర్వకలు ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)** క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడ తాయని ఓర్వకల్లు మండలంలోని శకునాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సునీత తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలను.. రెండవ మంగళవారం రోజు ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో సాధన చేసి జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాలని కోరారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలతోపాటు శారీర దృఢత్వం,మానసికోల్లాసం కలుగుతాయని తద్వారా విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆమె సూచించారు.
**డబల్ క్రౌన్ సాధించిన మణిదీప్ జట్టు.**
పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీల్లో కబడ్డీ,క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన మణిదీప్ జట్టు డబుల్ క్రౌ న్ సాధించింది. కబడ్డీ తుది పోరులో చిన్న రాముడు జట్టుపై 20..16 పాయింట్ల తేడాతో గెలుపొంది ట్రోఫీ సాధించగా.. క్రికెట్ పోటీలో యశ్వంత్ జట్టుపై ఏడు పరుగుల తేడాతో విజయాన్ని సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో జరిగిన ఖో ఖో పోటీలో లిస్మిత జట్టు ఉషా జట్టుపై ఆరు.. ఐదు పాయింట్ల తేడాతో గెలుపొంది విజయం సాధించి విన్నర్స్ ట్రోఫీ సాధించింది. కబడ్డీ పోటీలో ఉషా జట్టు, ఉమామహేశ్వరి జట్టును 20 -19 పాయింట్ల తేడాతో ఓడించి ట్రోఫీ గెలుపొందింది. గ్రీన్ కోర్ సౌజన్యంతో విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేస్తారని వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఎం.డి భాష నరసింహులు తెలిపారు.

## ఓర్వకల్లులో ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజులు శిక్షణ ప్రారంభం






**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలోFLN జ్ఞానజ్యోతి 120 రోజులు శిక్షణా కార్యక్రమం లో భాగంగా రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం కు సంబంధించిన శిక్షణా కార్యక్రమం ఈరోజు ఓర్వకల్లు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు లో ప్రారంభమైనది శిక్షణా కార్యక్రమం గురించి మండల విద్యాశాఖాధికారి 1 రాంభూపాల్ రెడ్డి గారు మండల విద్యాశాఖాధికారి 2 ఓంకార్ యాదవ్ గారు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి గారు ప్రసంగించి కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో DRPలుగా ICDS సూపర్వైజర్ రాజ్యలక్ష్మి గారు సూపర్వైజర్ జరీనా గారు ఉపాధ్యాయులు రామలింగేశ్వర రెడ్డి ,పోలునాయక్ మరియు నాగేంద్ర వ్యవహరించారు.. అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం లో హాజరైనారు. ఈ కార్యక్రమం లో బాల్యారంభ దశ నుంచి పిల్లల సంరక్షణ పోషణ వివిధ ప్రభుత్వ పథకాలు ఆరోగ్యం సమగ్రాభివృద్ధి పాఠశాల సంసిద్ధత మొదలైన అంశాల గురించి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తారు.

## ఈ నెల 20న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లినరీ సమావేశంను జయప్రదం చేయండి.

**- ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి లతీఫ్**

**ఆళ్లగడ్డ ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్**
పాణ్యంలోని షాదీఖానాలో ఈనెల 20న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బస్టాండ్ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారని ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20న నిర్వహించనున్న జిల్లా ప్లినరీ సమావేశంలో విద్యారంగ సమస్యల పరిష్కారంపై చర్చించి పోరాటాలకు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు మున్నా, ఓబులేష్, సాగర్, బాబు, తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి లో వెలగని వీధి దీపాలు

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**చిప్పగిరి, ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్ )**చిప్పగిరి మండల కేంద్రంలోని బస్టాండ్, ప్రధాన రహదారుల్లో పది రోజులుగా విద్యుత్ దీపాలు వెలగక చీకటి అలుముకుంది. రాత్రి వేళ బస్టాండ్‌తో పాటు ప్రధాన రహదారుల గుండా రాకపోకలు సాగించే స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు చీకట్లోనే నిల్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారుల్లోనూ విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ రహదారులు చీకటిమయంగా మారడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టి వెలుగులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పోలీసుల సహకారం అవసరం

## కర్నూలులో రెండో రోజు పర్యటించిన ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ కర్నూలులో రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా స్టేట్ గెస్ట్ హౌస్‌లో వక్ఫ్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పోలీసుల సహకారం, ఆక్రమణల నివారణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గాల్లోని వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి చైర్మన్ నగరంలోని పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించారు. ఆయా ఆస్తుల ప్రస్తుత పరిస్థితి, వాటిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడంతో పాటు వాటిని అభివృద్ధి చేసి సమాజానికి మరింత ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అనంతరం కర్నూలులోని ఈడెన్ గార్డెన్స్‌లో మహ్మద్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తాలిం ఏ హునర్' థ్యాంక్ యూ మీట్ కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షాబీహా పర్వీన్‌తో పాటు ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# 13 వ తేదీ వైయస్ జగన్ కర్నూల్ పర్యటనను విజయవంతం చేయండి

## వైకుంఠం మల్లికార్జున చౌదరి



**చిప్పగిరి, ఆగస్టు, 11( రిపబ్లిక్ న్యూస్)** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 13 న కర్నూలు పర్యటనకు రానున్న నేపథ్యంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని చిప్పగిరి మండల సీనియర్ వైసీపీ నాయకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున కర్నూలుకు తరలిరావాలని కోరారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి పర్యటన విజయవంతమయ్యేలా కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో నాయకులు కార్యకర్తలను సమీకరించి కర్నూలుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, వైసీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైకుంఠం మల్లికార్జున చౌదరి కోరారు.

# చిట్రెడ్డి చెరువులో పడి యువకుడు మృతి

## - అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పోలీసులు



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్**
ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు కానీ 9 సంవత్సరాల క్రితం ఒక మూగ చెవుడు యువకుడు ( పేరు తెలియదు 28 సంవత్సరాలు)చౌడేపల్లికి చేరుకున్నాడు బస్టాండులో అందరితో మంచితనంతో ఉంటూ పనులు చేసుకుని సంపాదించి జీవించేవాడు ఈ క్రమంలో మంగళవారం చౌడేపల్లికి సమీపంలోని చిట్రేడ్డి చెరువులో శవమై తేలాడు ప్రతిరోజు స్నానానికి చెరువుకు వెళ్లేవాడు ఇదే క్రమంలో ఈనెల 10న స్నానానికి వెళ్లిన అతను తిరిగి రాలేదు. సందేహం వచ్చిన స్థానిక బస్టాండ్లో ఉండేవారు చుట్టుపక్కల వెతికి వెతకగా చెరువులో శివమై కనిపించాడు మూగ అతనిగా గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. అయితే పారిశుద్ధ కార్మికులు మృతదేహాన్ని చెరువులో నుంచి తీసేందుకు రాకుండా పోవడంతో స్వయంగా పోలీసులే గట్టుపైకి తెచ్చి అనాధ సవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు

# తల్లిబిడ్డల ఆరోగ్య రక్షణకు 102 సేవలు మరింత బలోపేతం

## రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలు ప్రారంభం.. కర్నూలు జిల్లాకు 27

## ప్రభుత్వ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత: మంత్రి టీజీ భరత్ గుప్తా




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్య సేవలు అందించేందుకు 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలను ప్రారంభించగా, కర్నూలు జిల్లాకు 27 వాహనాలను కేటాయించినట్లు చెప్పారు. కర్నూలు నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో మంత్రి టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తదితరులతో కలిసి 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గర్భిణులను అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు తరలించడం, ప్రసవానంతరం తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో 102 సేవలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. నూతన వాహనాల్లో ఏసీ సదుపాయంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఆధునిక సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు జిల్లాకు కేటాయించిన 27 వాహనాలను అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచి మారుమూల ప్రాంతాల నుంచి గర్భిణులు, బాలింతలకు సకాలంలో రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వ వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు, వనరులను సమకూరుస్తున్నామని తెలిపారు.
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతులు, వైద్య పరికరాలు, భవనాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు అవసరమైన చోట సీఎస్ఆర్ నిధుల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 21 భవనాలకు సంబంధించిన అభివృద్ధి, బలోపేత పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కర్నూలు పాత నగరంలోని గడియారం ఆసుపత్రిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రసవ సేవలు అందించిన ఈ ఆసుపత్రిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

**హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక రవాణా సదుపాయం**
జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు మరింత బలోపేతం కావడంతో హైరిస్క్ గర్భిణులు, ప్రసవానంతర తల్లులు, నవజాత శిశువులకు సురక్షిత రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. కర్నూలు జిల్లాకు ఇప్పటికే 27 వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, మరో 17 వాహనాలు త్వరలో జిల్లాకు రానున్నాయని తెలిపారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతో హైరిస్క్‌లో ఉన్న గర్భిణులకు పికప్, డ్రాప్‌తో పాటు ప్రసవానంతర రవాణా సేవలు అందుతాయని వివరించారు.
వాహనాల్లో ఏసీ సౌకర్యంతో పాటు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ఎమర్జెన్సీ బటన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి గర్భిణి, ప్రసవానంతర మహిళ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**తల్లి, బిడ్డల సురక్షిత ప్రయాణానికి ఉపయోగకరం**
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2017లో ప్రారంభమైన తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.
హైరిస్క్ గర్భిణులను ఆసుపత్రులకు తరలించడంతో పాటు ప్రసవానంతరం తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో ఈ వాహనాలు ఉపయోగపడతాయని చెప్పారు. నూతన వాహనాల్లో మెరుగైన భద్రతా సదుపాయాలతో పాటు ఏసీ వసతి కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా జనసేన అధ్యక్షులు సురేష్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల మధ్య.. జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహణ

## మీడియా రంగంలో.. మరింత ఎదగాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు




**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):**
అనిల్ చౌదరి మీడియా రంగంలో మరింత ఎత్తు ఎదగాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనిల్ జన్మదిన వేడుకలు సహచరుల మధ్య అత్యంత మధురంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఐ న్యూస్ ప్రధాన కార్యాలయంలో అనిల్ చౌదరి జన్మదిన వేడుకలు మిత్రులు, పత్రికా విలేకరుల మధ్య ఉత్సాహంగా జరిగాయి. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పత్రికా రంగానికి చెందిన పలువురు హాజరై అనిల్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

**మరిన్ని ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలి**
రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి అనిల్ చౌదరి మీడియా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వృత్తిపరమైన నిబద్ధతతో పాటు క్రమశిక్షణ, విలువలు, సహచరులతో సమన్వయం పాటిస్తూ ముందుకు సాగితే మరిన్ని ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. మీడియా రంగంలో నిరంతరం నేర్చుకుంటూ సమాజానికి ఉపయోగపడే విధంగా తన బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. అందులో భాగంగా గత ప్రయాణాన్ని గుర్తుచేసుకుని భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునే సందర్భమని పేర్కొన్నారు.

**బాధ్యతగా పనిచేస్తూ మంచి పేరు సంపాదించేందుకు కృషి**
అనిల్ చౌదరి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను పత్రికా సోదరులు, మిత్రుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై అభిమానంతో వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మీడియా రంగంలో తాను అంచెలంచెలుగా ఎదిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరినీ ఎప్పటికీ మరువబోనన్నారు. భవిష్యత్తులోనూ సహచరులు, మిత్రుల సహకారంతో మరింత బాధ్యతగా పనిచేస్తూ మంచి పేరు సంపాదించేందుకు కృషి చేస్తానన్నారు.

**వృత్తిపరంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి**
నగర అధ్యక్షుడు కేశవ మాట్లాడుతూ మిత్రుడు అనిల్ చౌదరి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ వృత్తిపరంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. అనంతరం మిత్రులు, పత్రికా ప్రతినిధులు అనిల్ చౌదరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ వేడుకలు మిత్రుల మధ్య ఆనందోత్సాహాలతో కొనసాగాయి. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు రవీంద్ర,జయప్రకాష్ (ఈసి), డాన్స్ రవి కుమార్, నాగరాజు (6 టీవీ), అమర్‌నాథ్‌రెడ్డి(10 టీవీ), స్వామి, సాక్షి శీన,దాదా పీర్ (ప్రైమ్ 9టీవీ), రిపబ్లిక్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

## డాగురా సురక్ష యోజన ఫౌండేషన్‌ను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
కర్నూలు జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్, డిజైనర్స్ అండ్ ఎడిటర్స్ అలైడ్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఏఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉరుకుంద శ్రీను పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ డాగురా సురక్ష యోజన ఫౌండేషన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కెమెరా పనితీరు, లైటింగ్, ఎడిటింగ్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకున్నప్పుడే ఫోటో, వీడియో రంగంలో



వృత్తిపరంగా రాణించగలరని పేర్కొన్నారు.
రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు తాలూకా స్థాయిలో మాత్రమే అసోసియేషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు. వాటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు.
**నూతన కార్యవర్గం:**జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా కె. శ్రీనివాసరెడ్డి, బోరెల్లి సుధాకర్, వై. రాంభూపాల్ రెడ్డిలను ఎన్నుకున్నారు. క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులుగా బైరెడ్డి ప్రతాపరెడ్డిను, జిల్లా అధ్యక్షుడిగా ఈశ్వర్ కన్నపును ఎంపిక చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రఘునాథ్, కోదండపాణి, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా కార్తికేయ రాజు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ కన్నపు మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫర్లతో పాటు వారి భార్యలకు కూడా సంఘంలో సభ్యత్వం కల్పించి ఆర్థిక భరోసా కల్పించడమే డాగురా సురక్ష యోజన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇప్పటికే విధివిధానాలను రూపొందించామని చెప్పారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోరెల్లి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను బలోపేతం చేయడంలో రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు, డిజైనర్లు, ఎడిటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ప్రముఖ వైద్యుడు డా. కొండయ్య మృతి




డా. కొండయ్య (ఫైల్ ఫోటో)

**అనంతపురం క్రైమ్, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు, కేకే ఆసుపత్రి నిర్వాహకుడు, లోకసత్తా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు డా. కొండేటి కొండయ్య మంగళవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన మృతితో అనంతపురం నగరంలోని వైద్య, రాజకీయ, సామాజిక వర్గాల్లో విషాదం నెలకొంది.
**వైద్య రంగంలో విశేష సేవలు:**ప్రముఖ జనరల్ సర్జన్‌గా పనిచేసిన డా. కొండయ్య అనంతపురం నగరంలో వైద్య రంగానికి విశేష సేవలందించారు. కేకే ఆసుపత్రి నిర్వహణ, అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ అనేక మంది రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్యుడిగా ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్న ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. లోకసత్తా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ప్రజా సమస్యలపై తనదైన రీతిలో స్పందించారు.
**కుటుంబ సభ్యులకు తీరని లోటు:** డా. కొండయ్య ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, లోకసత్తా పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి వైద్య, రాజకీయ, సామాజిక రంగాలకు తీరని లోటని పలువురు సంతాపం తెలిపారు. డా. కొండయ్య భార్య సంధ్య. పెద్ద కుమారుడు కృతిన్ ప్లాస్టిక్ సర్జన్‌గా, చిన్న కుమారుడు కుషల్ ఎంబీబీఎస్ వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. డా. కొండయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని పలువురు ప్రార్థించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# నేతన్న సేవ డబ్బులు అందనినేతన్నలకు ఆర్థిక సహాయం అందేలాకృషి చేస్తా-ముక్కా వరలక్ష్మి.

**రైల్వే కోడూరు ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్.**



నియోజకవర్గంలోని పెనగలూరు పుల్లంపేట మండలాలకు చెందిన చేనేత కార్మికులు నేతన్న సేవలో భాగంగా వారి ఖాతాలో ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసా జమ కావడం లేదని, అందుచేత మంగళవారం ముక్క వారి పల్లి గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి నేతన్నల తో సమావేశమై అర్హత ఉందా లేదా ఏవైనా సమస్యలతో అకౌంట్ లోకి జమ కాలేదా తదితర విషయాలను సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సమస్యను అడిగి తెలుసుకున్నారు చేనేత కార్మికుల అకౌంట్లో ప్రభుత్వం అందించే నేతన్న సేవా కార్యక్రమానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మగ్గం కార్మికులకు ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పుడిచేర్ల, కేతవరం గ్రామాల్లో నిర్వహించిన '2 ఏళ్లనమ్మకంఅభివృద్ధిసంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమం

**ఓర్వకల్లు మండలం టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి**

**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**



కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి అనంతరం కేతవరం గ్రామం లో రూ 12 లక్షల తో సీసీ రోడ్లు మరియు రెండు పుడిచేర్ల గ్రామం లో రూ 15 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు,

**పూడిచెర్ల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు**

పూడిచెర్ల గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది.అదే విధంగా గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉరవకల్లు మండల టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కడమూరి శివుడు, టీడీపీ నాయకులు సూరా,రామసుబ్బారాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ కే. మధుశేఖర్ , పాల్గొనడం జరిగింది.ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎంజగన్ రెడ్డి కర్నూలు పర్యటనకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం

**పాణ్యం మాజీఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు,ఈ నెల 13వ తేదీన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లతో నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ,ఎస్వీ విజయ మనోహరి ,కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి,ఆదిమూలపు సతీష్ ,కర్నూలు నగర మాజీ మేయర్ బి వై. రామయ్య, హమ్మద్ అలీఖాన్ ,మాజీ డిప్యూటీ మేయర్ సిద్ధరెడ్డి రేణుక వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ శ్రేణుల సమీకరణపై నాయకులతో చర్చించారు.అనంతరం ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ నుంచి కర్నూలు జైలుకు వెళ్లి జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే శ్రీ విరూపాక్షిని జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించనున్న నేపథ్యంలో, పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై నాయకులకు కాటసాని రామభూపాల్ రెడ్డి గారు దిశానిర్దేశం చేశారు.జగన్ పర్యటనను విజయవంతం చేసేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలి అని పిలుపునిచ్చారు

# గుట్టపాడు గ్రామంలోవర్షం గంగమ్మ కు పూజలు నిర్వహించిన గ్రామస్తులు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో మంగళవారం వర్షం కోసం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గంగమ్మకు పూజలు నిర్వహించారు ముందుగా గ్రామంలోని ఉన్నటువంటి దేవతలందరికీ టెంకాయలు కొట్టి గంగమ్మకు వర్షం రావాలని ప్రత్యేక పూజలు ప్రతి ఒక్కరూ గ్రామంలో గంగమ్మ కు టెంకాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు వర్షం రావాలని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత మృతి

**మహానంది, ఆగస్టు 11,( రిపబ్లిక్ న్యూస్)**



మహానంది మండలం ఎం. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత(45) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఏపీ మోడల్ స్కూల్ వద్ద సమావేశం నిర్వహించేందుకు వెళ్లగా అక్కడున్న వారితో మాట్లాడుతూ ఉండగానే కింద పడింది. దీంతో అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోలుకోలేక మృతి చెందినట్లు ఉద్యోగులు తెలిపారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ పీడీ లీలావతి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 25 వేలు అందించారు.

# గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించండి.

**రామిరెడ్డి ద్వజారెడ్డి.**

**రైల్వే కోడూరు ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్.**

గ్రామాల్లో పలు సమస్యలు పేరుకుపోయాయని స్థానిక నాయకులు కార్యకర్తలు మా దృష్టికి తీసుకొచ్చారని అధికారులు ఆ దిశగా చూపు సారించాలని, సమస్యలను గ్రామాలకు వెళ్లి తెలుసుకొని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని మండల ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు,

రైల్వే కోడూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన సమస్యలపై అధికారులను ఆదేశించారు ఈ సమావేశం మండల అభివృద్ధి అధికారి హరితమ్మ ఆధ్వర్యంలో జరిగినది ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి ద్వజారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ప్రజల కోసం ఎంత దూరమైనా వస్తానని వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలకోసం పోరాడతానని, ఆసమస్యల పరిష్కారానికి అధికారుల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యలు



పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభా ముఖముగా ఆయన అన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారంలో ఉండవలసిన అవసరం లేదని ప్రజా సమస్యల పరిష్కరిస్తే ప్రజలు వారిని గుండెల్లో పెట్టుకొని చూస్తారని ఆయన అన్నారు అనంతరం కోడూరు పట్టణం సరసం పేట దగ్గరలోని గుంజిన్ నది దగ్గరలో ఉన్న స్మశాన వాటిక దగ్గర పుర ప్రజలు చెత్తాచెదారం అరవేయడంతో అక్కడ గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ఒకరు అప్పుడప్పుడు నిప్పు అంటించడంతో ఆ పొగ పట్టణం మీద ప్రసరించి ప్రజలకు అసౌకర్యముగా తయారవుతుందని రాష్ట్ర సీఐటీయూ కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ ఎండిఓ కి సర్వసభ్య సమావేశంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి సమక్షంలో ఫిర్యాదు చేయడం జరిగినది సత్వరమే ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన వారిని కోరారు ఎండిఓ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని ఆయనకు హామీ ఇవ్వడం జరిగినది,

కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో హరితమ్మ, జడ్పీటీసీ





పాలెంకోట రత్నమ్మ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్ భాష పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి పంచాయతీ కార్యదర్శులు ,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు మరియు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికల విద్యకు పెద్దపీట

**మహాత్మ పూలే బాలికల పాఠశాల ప్రారంభం**

**విద్యారంగంలో నూతన ఒరవడి..**

**కూటమి ప్రభుత్వంతో విద్యకు మహర్దశ**

**గుంతకల్లు ఎడ్యుకేషన్, ఆగస్టు 11: (రిపబ్లిక్ న్యూస్)**

బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి భవిష్యత్తుకు పునాది వేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ అన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని ఏబీ ఫంక్షన్‌హాల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి సవిత, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాలను ప్రారంభించారు.



**విద్య, పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు**

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో బాలికల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అందులో భాగంగా విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని, ముఖ్యంగా బాలికలకు నాణ్యమైన విద్య అందితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ఏర్పడిన రెండేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది నూతన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గుంతకల్లులో మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.ఈ పాఠశాల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ సమయంలోనే పాఠశాల ప్రారంభానికి కృషి చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అధికార యంత్రాంగాన్ని ఆమె అభినందించారు.

**ప్రస్తుతం విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి తీసుకువస్తాం**

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో విద్యా రంగం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని, ప్రస్తుతం విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. బాలికలు విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గుంతకల్లులో ఎంజేపీ బాలికల పాఠశాల ఏర్పాటు కావడం వల్ల స్థానికంగా ఎంతోమంది విద్యార్థినులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

**నాణ్యమైన విద్య అందిస్తున్నందుకు రాజీనామా చేయాలా**

డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. లోకేష్ ఎందుకు రాజీనామా చేయాలి అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో డీఎస్సీ కోసం ఎదురుచూసిన అభ్యర్థులకు సరైన అవకాశం కల్పించలేదని, ప్రస్తుతం డీఎస్సీ నిర్వహించిన తర్వాత అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నందుకు లోకేష్ రాజీనామా చేయాలా .. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నందుకు రాజీనామా చేయాలా? డీఎస్సీ నిర్వహించినందుకు రాజీనామా చేయాలా? అని వైఎస్సార్‌సీపీ నాయకులను మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులపై దొంగ ప్రేమ చూపిస్తూ రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

**విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయం**

రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బాలికలకు విద్యా అవకాశాలు కల్పించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పట్టణంలో బాలికల కోసం ప్రత్యేకంగా ఎంజేపీ పాఠశాల అందుబాటులోకి రావడం స్థానిక విద్యార్థినులకు ఎంతో





ఉపయోగకరమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, నైపుణ్యాలు, నైతిక విలువలు పెంపొందించేలా విద్యా సంస్థలు పనిచేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, పత్తి హిమబిందు, కేసి హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత తోనే దేవాలయాలు, సనాతన ధర్మంపై విద్రోహుల దాడులనుఅరికట్టవచ్చు...

## వీరాపూర్ శ్రీరామ హృదయ కలశ యాత్రలో భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజీ శ్రీనివాస్ గౌడ్...

**రాయికల్ మండలం ఆగస్ట్,11( రిపబ్లిక్ న్యూస్)**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలనే విద్రోహుల, తీవ్రవాదుల నుండి దేశం సంరక్షించ బడాలనే, భక్తుల ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలనే సత్ సంకల్పాలతో వీరాపూర్ లో భగవద్గీత ధర్మ ప్రచారక్ లు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో, వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర గ్రామ పంచాయితీ నుండి శ్రీ హనుమాన్ దేవాలయం వరకు ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు చెరుకు మధు శర్మ, వికాస తరంగిణి బాధ్యులు చిలుకమర్రి శ్యామసుందరాచారి, వేల్పుల స్వామి యాదవ్, గన్నవరం గంగాధర్ లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ డిండిగాల గంగురామస్వామి గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నీలి మహేందర్, ఉపసర్పంచ్ దంపాల నర్సారెడ్డి లకు అందజేయడంతో గ్రామపంచాయతీ నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు జై శ్రీరామ్ నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమ నిర్వహకులు, భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజి




శ్రీనివాస్ గౌడ్ మాట్లాడూతూ హిందువులు కులాల వారిగా, రాజకీయాల వారిగి విడిపోవడం, అనైక్యత కారణంగా హిందువుల శక్తిపీఠాలు, శక్తి కేంద్రాలైన దేవాలయాలపై, సనాతన ధర్మంపై కొందరు విద్రోహులు దాడులు చేయడం చూడడం బాధాకరమని, కేవలం సనాతన ధర్మంలోనే లోకా సమస్తా సర్వేజన సుఖినోభవంతు, స్వీయ ఆరాధన, సర్వ ఆధరణ అనే ఆచరణాత్మకత కనిపిస్తుందని, హిందువుల ఐక్యత తోనే దేవాలయాలు, సనాతన ధర్మంపై విద్రోహుల దాడులను అరికట్టవచ్చని ఇకనైనా హిందువులు ఐక్యంగా వుండాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకుని నిత్యజీవితంలో ఆచరించాలని అన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కవి రచయిత కనికరపు స్వామి, జవ్వాజి రాములు, సోమ రాజు, మోతె ప్రదీప్, దమ్మ రాజు, కోమటి రమేష్, నారాయణ, బైరి అక్షయ్, నరేందర్, లచ్చన్న, లత, లలిత, శ్రీమతి, లావణ్య, మమత 200 మంది అంజనేయ స్వామి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు ఏది చేయూత

**మల్లాపూర్ ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**





ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చిన హామీలు నీటి మూటలవుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకంలో భాగంగా కొత్త పించన్లు మంజూరు చేసేందుకు నిర్ణయించింది. ఈనెల 15 నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఇందులో బీడీ కార్మికులకు మొండిచేయి చూపడంతో బీడీ కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి సమస్య గురించి మల్లాపూర్ మండలానికి చెందిన బీడీ కార్మికులు మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద దర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై అనిల్ కుమార్, యంపిడివో అల్వాల శ్రీకాంత్ దర్నా వద్దకు చేరుకుని మహిళలతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి బీడీ కార్మికులకు పించన్ వచ్చే విధంగా నివేదిక పంపుతామని తెలపడంతో మహిళలు దర్నా విరమించారు. అనంతరం బీడీ కార్మికులు యంపిడివోకి వినతిపత్రం అందజేశారు.

## ఇటిక్యాల ఆర్ఎంపీ డాక్టర్ రాజేందర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను, పలువురిని పరమర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండలం ఆగస్టు,11( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన కవితా శ్రీ జర్నలిస్టు ఆర్.ఎం.పి డాక్టర్ కొమురవెల్లి రాజేందర్ మరణించగా వారి కుటుంబ సభ్యులు రాజు శ్రీనివాస్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట ఆత్మ చైర్మన్ కాట్పల్లి గంగారెడ్డి డాక్టర్ రఘునాథ్ ఉన్నారు అలాగే రాయికల్ మండలం వడిలింగాపూర్ గ్రామ సర్పంచ్ మానస సాయికుమార్ కూతురు పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు అలాగే జగిత్యాల ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ భీమేష్ తండ్రి కోటగిరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ . నాయకులు నాదెం శంకర్,దాసరి ప్రవీణ్, పోతునూక మహేష్, తదితరులు ఉన్నారని రాయికల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు తెలిపారు

## ఎంపీ ధర్మపురి అర్వింద్ ,బోగా శ్రావణి సహకారం తో కుర్మపల్లి గ్రామానికి సిసి రోడ్ నిర్మాణానికి 3లక్షల ఎంపీ నిధుల మంజూరు

### కుర్మపల్లి ఉపసర్పంచ్ పుల్లలత మల్లేష్ వెల్లడి

**రాయికల్ మండలం ఆగస్టు,11( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుర్మపల్లి గత ఎన్నికల్లో 6 వార్డ్ నుండి వార్డ్ నెంబర్గా ఏకగ్రీవం కావడం జరిగింది ఆ ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిసి రోడ్డు గురించి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అభ్యర్థించాగా అతి తక్కువ సమయంలో నిధులు తీసుకువచ్చి హామీని నెరవేర్చడం జరిగింది అని గ్రామ ఉపసర్పంచ్ పుల్ల లత మల్లేష్ తెలిపారు అలాగే రాయికల్ మండలంలో ధర్మాజి పేటకు ఒక లక్ష ముప్పై మూడువేలతో హైమస్ లైట్ అలాగే బోరువెళ్ళు 1,50,000 తో కట్కాపూర్ కమ్యూనిటీ హాల్ కు మూడు లక్షలు, ఇటిక్యాల హైమాస్ లైట్ కు లక్ష 33000, శ్రీరామ్నగర్ హైమాస్ లైట్ లక్ష ముప్పై మూడు వేలు,గుడేటి కాపు సంఘం భూపతిపూర్ కు రెండు లక్షలు, కొత్తపేట్ కు జిమ్ కోరకు 3 లక్షల రూపాయలు, రాజ్ నగర్ తండాకు 1,33,000లతో ఐమాక్స్ లైట్ రామాజీపేటకు మహిళా భవన్ కు 2 లక్షల రూపాయలు నిధులు మంజూరి చేశాడని పులి లత మల్లేష్ తెలిపారునిధులు మంజూరు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి డాక్టర్ బొగాశ్రావణి కి కృతజ్ఞతలు తెలిపిన కుర్మపల్లి ఉప సర్పంచ్ పుల్ల లత మల్లేష్ తేలిపారు

## జ్ఞాన జ్యోతి పేరుతోఅంగన్వాడీలకు శిక్షణ తరగతులు : సిడిపిఓ రేణుక.





**రైల్వే కోడూరు ఆగస్టు 11 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం ముక్కవారి పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల శిక్షణా తరగతులు జరుగుతున్నావని సిడిపిఓ రేణుక అన్నారు, నూతన విద్యా విధానం ప్రకారం మొదటి 5 సంవత్సరాలను ఫౌండేషన్ స్టేజి గా తీసుకోవడం జరిగినదని అనగా అంగన్వాడి సెంటర్లో మూడు సంవత్సరాలు, ప్రైమరీ స్కూల్లో ఒకటి రెండు తరగతులు ఫౌండేషన్ స్టేజ్ గా నిర్ణయించి ఈ స్థాయి పూర్తయ్యేసరికి విద్యార్థుల్లో భాష గణితం లో పూర్తిస్థాయి సామర్థ్యం సాధించాలని నిపున్ భారత్ మిషన్ నిర్ణయించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కలిగేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు ఆమె అన్నారు అంగన్వాడి టీచర్లకి జ్ఞాన జ్యోతి పేరుతో వారంలో మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఓబులవారిపల్లి పుల్లంపేట కోడూరు మండలాలకు చెందిన అంగన్వాడీలకు ఈ శిక్షణ ఇస్తున్నామని అనంతరం మరో దఫా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఫౌండేషన్ స్టేజ్ లోనే వారికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని అందులో భాగమే ఈ జ్ఞాన జ్యోతి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శివరామిరెడ్డి, రెడ్డయ్య, మరియు వి.వి సోమేశ్వర్ డి ఆర్ పిఎల్ఓ, మరియు ఎస్ ఆర్ వి ఎం, డిఆర్ పి ఐసిడిఎస్, మరియు వై నిర్మలాదేవి డిఆర్పి ఐసిడిఎస్, బి మస్తాన్ బాబు డిఆర్పి ఎస్ జి టి,

# రాయికల్ అంగడి బజారులో బస్సు షెల్టర్ నిర్మించారా ?

**ప్రశ్నిస్తున్న పట్టణ ప్రజలు-??**

**"బస్టాండ్ కొరకు వచ్చిన నిధులు 30 లక్షల రూపాయలు మున్సిపాలిటీ ఆధీనములో ఉంటూ బ్యాంకులో ములుగుతున్నాయి"**



**రాయికల్ మండలం ఆగష్టు,11( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ అంగడి బజార్, పాత బస్టాండ్ లో నిర్మిస్తామన్న బస్ షెల్టర్ ఇంతవరకు నిర్మించకపోవడం ఎతీతవరకు సమంజసమని మున్సిపల్ చైర్మన్ కమిషనర్ లను ప్రశ్నిస్తున్న పట్టణ ప్రజలు ఎండాకాలం ఎండుతూ వానకాలం నాన్నతో ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది వర్షాకాలం వచ్చింది బస్సుల కొరకు పట్టణవాసులు మండల వాసులు నిల్చుందామంటే షెల్టర్ లేక బస్టాండ్ లో తడుస్తూ పోయే ప్రయాణాలను వాయిదా వేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని ప్రయాణికులు అంటున్నారు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు పాలకవర్గం!! గతంలో ఉన్న పాత పాలకవర్గం బస్టాండ్ కొరకు ఎన్సిసిఎల్ కింద 30 లక్షల రూపాయలు మంజూరయ్యాయి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర్ హనుమాన్లు అప్పటి సింగిరేణి సిఎండి శ్రీధర్ ను కలిసి పట్టణములో ఎన్సిసిఎల్ పథకం కింద 30 లక్షల రూపాయలు మంజూరు చేయించారు ఈ నిధుల ద్వారా బస్ షెల్టర్ ఓపెన్ జిమ్ పార్క్ వంటి అభివృద్ధి పనులకు చేపట్టాలని నిర్ణయించారు అట్టి డబ్బులు 30 లక్షలు బ్యాంకుల ములుగుతున్నాయి

కానీ నిర్మించక కొత్త పాలకవర్గం ఎన్నుకున్న ఆ పాలకవర్గం కూడా అదే బాటలో నడుస్తుందని విద్యావేత్తలు అంటున్నారు మరోవైపు జగిత్యాల డిపో అధికారులు బస్సు సెంటర్ నిర్మాణం కొరకు పలుమార్లు పరిశీలించినప్పటికీ అది కాగితల పరిమితమయ్యాయి

బస్టాండ్కు సంబంధించిన 30 లక్షల రూపాయలు నిధులు కూడా రాయికల్ మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్నాయి పనిచేయడానికి వీరికి ఎందుకు ఆలస్యం జరుగుతుంది మొత్తం యువరక్తం రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని చాలా ఆశపడ్డ ప్రజానీకానికి వారి ఆశలు అడియాస లయ్యయని విద్యావేత్తలు అంటున్నారు ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ పాలకవర్గం తప్పనిసరి బస్సు షెల్టర్ నిర్మించాలని అలాగే బస్సులు కొత్త బస్టాండ్



ఉపయోగిస్తూ అంగడి బజార్ మీదుగా గాంధీ చౌక్ ద్వారా వెళ్తే ప్రయాణికులకు సౌకర్యం ఉంటుందని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా పాలకవర్గం నిర్ణయం తీసుకొని బస్సు షెల్టర్ నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ను రాయికల్ పట్టణ ప్రజల కోరుతున్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియలో మెదక్ జిల్లా 100 శాతం పూర్తి

**మెదక్ నియోజక వర్గంలో 2,20,427 మంది ఓటర్లలో 201705 మంది వివరాల డిజిటలైజేషన్**

**నర్సాపూర్ నియోజకవర్గంలో 2,32714 మంది ఓటర్లలో 20,84,99 డిజిటలైజేషన్ పూర్తి**

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 11**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మెదక్ జిల్లా ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జూన్ 25వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. తొలి దశలో జూన్ 25 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

అనంతరం జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరించడంతో పాటు ఓటర్ల వివరాల పరిశీలన, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్ ప్రక్రియను మెదక్ జిల్లాలో నూరు శాతం



పూర్తి చేసినట్లు వెల్లడించారు.

మెదక్ నియోజకవర్గంలో మొత్తం 2,20,427 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,01705 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 91.51 శాతంగా ఉందని పేర్కొన్నారు.

మిగిలిన 18,722 మంది ఓటర్లను అన్కలెక్టబుల్గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 5431 మంది మరణించిన వారు, 3433 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 8948 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు,874 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని,36 అదర్స్ గా ఉన్నారని వెల్లడించారు. అన్కలెక్టబుల్గా గుర్తించిన వారి శాతం 8.49 శాతంగా ఉందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 232713 మంది ఓటర్లు ఉండగా, వారిలో 20,8499 మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 89.59 శాతంగా ఉందని పేర్కొన్నారు.

మిగిలిన 24,214 మంది ఓటర్లను అన్కలెక్టబుల్గా గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 7735 మంది మరణించిన వారు, 3414 మంది డబుల్ ఎంట్రీలు ఉన్నవారు, 12153 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, 634 మంది ఆచూకీ లభించని వారు ఉన్నారని వెల్లడించారు. 278 అదర్స్ గా అన్కలెక్టబుల్గా గుర్తించిన వారి శాతం 10.41 శాతంగా ఉందన్నారు.

డిజిటలైజేషన్ పూర్తయిన వారి శాతం, వివిధ కారణాలతో అన్కలెక్టబుల్గా గుర్తించిన శాతం కలిపి మెదక్ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## హెచ్ఐవీ పరీక్షలకు డిజిటల్ విధానం - క్యూఆర్ కోడ్తో సులభంగా సేవలు

### పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 11**

మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో క్యూ ఆర్ కోడ్ సేవల పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...హెచ్ఐవీ (ఎయిడ్స్)పై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, అవసరమైన వారికి పరీక్షలు మరియు సేవలను మరింత సులభంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి వస్తుందన్నారు.

క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా సమీపంలోని హెచ్ఐవీ పరీక్షా కేంద్రాలు, అందుబాటులో ఉన్న సేవలు తదితర వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందనీ, హెచ్ఐవీపై అనుమానం ఉన్న వారు భయపడకుండా,



గోప్యతకు భంగం కలగకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

హెచ్ఐవీని ముందుగా గుర్తించడం ద్వారా అవసరమైన వైద్య సేవలు, చికిత్సను సకాలంలో పొందే అవకాశం ఉంటుందనీ ,ప్రజలు అపోహలకు గురికాకుండా హెచ్ఐవీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని, అవసరమైన వారు సమీపంలోని ఐసీటీసీ/హెచ్ఐవీ పరీక్షా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

"హెచ్ఐవీపై అవగాహన సకాలంలో పరీక్ష ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమం లో దామో డాక్టర్ జ్ఞానేశ్వర్ ,డాక్టర్ హరి ప్రసాద్ , ఐసిటిసి కౌన్సిలర్ ధనశ్రీ , గోపి సుధాకర్, రవి పీఎంవో శంకర్ రాథోడ్, కామిని రాజేశ్వర్ , స్కోప్ ఎన్జీవో ఉప్పలయ్య. అనిల్ ,లింక్ వర్కర్ ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్ ,స్టాఫ్ నర్స్ సౌందర్య, అంజిరెడ్డి ఏజూఎ శ్రీనివాస్ అకౌంటెంట్ రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి తో మహ్మద్ సాధిఖ్ మనువడు ప్రశంశలు.,

**ప్రజా రిపబ్లిక్ న్యూస్**

**స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 11**



బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్, మనువడు మహ్మద్ అంజార్ హుస్సేన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నా రెడ్డి తో సోమవారం రాత్రి హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్ లోని వారి నివాస క్వాటర్ లో తాను గీసిన డ్రాయింగ్ షీట్ పై తాను గీసిన బొమ్మలను చూయించగా, గీసిన బొమ్మలను చూసి ముగ్దులై ఆశీర్వదించి, భవిష్యత్తు లో ఉన్నత చదువులు చదివి, సమాజానికి ఉపయోగ పడాలని ఆకాంక్షంచారు. మహ్మద్ అంజార్ హుస్సేన్ మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రముఖ ప్రైవేట్ పంచవటి విద్యాలయం లో, 4 వ తరగతి చదువుతున్నాడు.అలాగే నా మనువడి అమ్మమ్మల నివాసం వనపర్తి జిల్లా కేంద్రం, అలాగే తాత అల్వాజ్ సయ్యద్ అక్తర్ ప్రముఖ వ్యాపారవెత్త, అధికార పార్టీ రాష్ట్ర నేత చిన్నా రెడ్డి కు అత్యంత దగ్గర సన్నిహితుడు, కావడం తో హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్ సముదాయం లో వారి అధికారిక క్వాటర్ లో తన మనువడి ను పరిచయం చేస్తూ,గీసిన డ్రాయింగ్ షీట్ ను చూపగ, నవ్వుతు డ్రాయింగ్ షీట్ పై తన ఆటో గ్రాఫ్ ఇచ్చారని సాధిఖ్ అన్నారు.

# చింతా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఫైర్

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? చింతా కు సవాల్

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 11**



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. జగ్గారెడ్డిపై విమర్శలు చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. తాము చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్కు సవాల్ విసిరారు. 2017లో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో కేసీఆర్, హరీష్ రావులు జగ్గారెడ్డిపై కక్ష పెంచుకున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలకు చింతా ప్రభాకర్ కౌ ఇచ్చిన కౌంటర్ పై కాంగ్రెస్ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్ కుటుంబానికి సంబంధించిన భూముల వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తారు. సీలింగ్ భూమి రిజిస్ట్రేషన్, దళితుల భూములు, సదాశివపేటలో రోడ్ల కబ్జా, మాలకుంట కబ్జా తదితర అంశాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్గా ఉన్న సమయంలో మహిళా కౌన్సిలర్ల పట్ల వ్యవహరించిన తీరుపైనా ప్రశ్నించారు.సదాశివపేటలో ఎక్కడికి రమ్మన్నా మేము అక్కడికి వస్తాం.. బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ఇకపై బీఆర్ఎస్ నాయకుల అవినీతి చిట్టాను ఒక్కొక్కటిగా బయటపెడతామని హెచ్చరించారు.సంగారెడ్డి అభివృద్ధిపై సైతం చింతా ప్రభాకర్కు కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. ఐఐటీ, ఇంటింటికీ మంజీరా నీరు, సంగారెడ్డిలింగంపల్లి నాలుగు లేన్ల రహదారి, ప్రభుత్వ పాలిటెక్నిక్, అగ్రికల్చర్, పీజీ కాలేజీల ఏర్పాటు, కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్ల అందజేత వంటి కార్యక్రమాలను జగ్గారెడ్డి చేపట్టారని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి జగ్గారెడ్డితోనే సాధ్యమైందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా, గుర్తుకు వచ్చే పేరు జగ్గారెడ్డిదేనని వివరించారు. ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు జగ్గారెడ్డి అని గుర్తు చేశారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# హజ్ మొదటి విడత రుసుము చెల్లింపుకు గడువు పొడిగింపు

**17 తేదీ వరకు పొడిగించిన కేంద్ర హజ్ కమిటీ**

**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి, ఆగస్టు11( రిపబ్లిక్ న్యూస్) :**
పవిత్ర హజ్ యాత్ర -2027 కు ఎంపికైన హాజీలు యాత్ర కోసం చెల్లించాల్సిన రుసుము మొదటి విడత మొత్తం చెల్లింపు గడువు తేదీని కేంద్ర హజ్ కమిటీ పొడిగించినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.10వ తేదీ వరకు మాత్రమే ఉన్న గడువును 17 వ తేదీ వరకు పొడిగించినట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. ఎంపికైన యాత్రికులందరూ అవసరమైన మొత్తాన్ని ఇప్పటివరకూ జమ చేయని పక్షంలో రూ.1,52,300 మొత్తాన్ని పొడిగించిన గడువు లోపు పూర్తి చేయాలని సూచించారు.అలాగే ఎంపికైన హజ్ యాత్రికులలో షార్ట్ హజ్ ప్యాకేజీని ఎవరైతే కోరుకున్నారో వారు తమను షార్ట్ హజ్ ప్యాకేజీ కింద పరిగణించాలని ధ్రువీకరిస్తూ, వారు కూడా పొడిగించిన గడువులోగా అవసరమైన మొత్తాన్ని జమ చేయాలని పేర్కొన్నారు. హజ్ యాత్రకు వెళ్లే హాజీలంతా క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/నెట్ బ్యాంకింగ్ ఉపయోగించి https://hajcommittee.gov.in లేదా హజ్ సువిధా యాప్‌లో అందుబాటులో ఉన్న ఇ-చెల్లింపు సౌకర్యం ద్వారా మొత్తాన్ని చెల్లించవచ్చన్నారు. ప్రతి కవర్ నంబర్‌కు ఎదురుగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న బ్యాంక్ రిఫరెన్స్ నంబర్‌ను ఉపయోగించి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏదైనా శాఖలలో హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఖాతాలో నిర్దేశించిన పే-ఇన్-స్లిప్ ద్వారా చెల్లించవచ్చునని తెలిపారు. ప్రతి కవర్‌కు అందించిన ప్రత్యేకమైన బ్యాంక్ రిఫరెన్స్ నంబర్‌ను డిపాజిట్‌లో తప్పనిసరిగా పేర్కొనాలన్నారు. ఈ నెల 17తేదీ లోపు అవసరమైన మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైన ఎంపికైన యాత్రికులందరి హజ్ సీట్లు, ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా రద్దు చేయబడతాయని కేంద్ర హజ్ కమిటీ హాజీలందరికీ తెలియజేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వచ్చే ఏడాది హజ్ యాత్ర కోసం 2830 మంది యాత్రికులు ఏపీ నుంచి దరఖాస్తు చేసుకోగా,2792 మంది ఎంపికయ్యారని, వీరిలో 460 మంది షార్ట్ హజ్ కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని మంత్రి మరోసారి గుర్తు చేశారు. విజయవాడ ఏంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లేందుకు 637 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. విజయవాడ ఎంచుకున్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను, ఏర్పాట్ల ను పగడ్బందీగా చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసిందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయం సాధించాలి

**లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్ అందించి ఆప్యాయంగా పలకరించాలి**

**పంపిణీ సమయంపై ముందుగానే టామ్‌టామ్ ద్వారా ప్రచారం చేయాలి**

**ఆగస్టు 15 వేడుకల్లో భాగంగా ఆరు ప్రత్యేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించి జిల్లాలో 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయం సాధించేలా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, లబ్ధిదారుల మొబైల్ నంబర్ల అప్‌డేషన్, ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ, పింఛన్ల పంపిణీ ప్రక్రియ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీలో జిల్లాను 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయం సాధించే స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలో సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పింఛన్ కోసం లబ్ధిదారుల నుంచి ఎలాంటి డబ్బులు అడగడం, తీసుకోవడం సహించేది లేదని స్పష్టం చేశారు.

పింఛన్లను సచివాలయాల్లో కాకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పింఛన్ పంపిణీ సిబ్బంది తమ ప్రాంతానికి వచ్చే సమయాన్ని ముందుగానే లబ్ధిదారులకు తెలియజేయాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో ముందస్తు ప్రణాళికతో పంపిణీ చేపట్టాలని సూచించారు. ఎంపీడీవోలు పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

పింఛన్ పంపిణీ అనంతరం ఐవిఆర్ఎస్ ద్వారా సేకరిస్తున్న లబ్ధిదారుల అభిప్రాయాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తక్కువ సానుకూల స్పందన నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, కారణాలను విశ్లేషించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీకి ముందుగానే గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా లబ్ధిదారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

సిబ్బంది వాస్తవంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆరు ప్రత్యేక కార్యక్రమాలు**

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఆరు ప్రత్యేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఆగస్టు 10 నుంచి 15 వరకు 'అనే... నేను' పేరుతో 3060 సెకన్ల వీడియోలను అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తమ లక్ష్యాలు, విజన్‌ను వివరిస్తూ ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.

ఆగస్టు 12 నుంచి 15 వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో 'తిరంగా సైకిల్ ర్యాలీలు' నిర్వహించి, ప్రముఖ ప్రదేశాల్లో దేశం కోసం తమ వంతు బాధ్యతపై ప్రమాణం చేయాలని సూచించారు.

ఆగస్టు 14న మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించి, నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాతీయ పతాకంతో ప్రమాణం చేసి, ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ఆగస్టు 13 నుంచి 15 వరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేయాలని తెలిపారు. ఆగస్టు 14, 15 తేదీల్లో ప్రభుత్వ భవనాలు, ప్రముఖ ప్రజా ప్రదేశాలను త్రివర్ణ



విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు.

ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు స్వయంగా దేశభక్తి, బాధ్యతపై ప్రతిజ్ఞ వాక్యాలను రూపొందించేలా ప్రోత్సహించాలని, ఉత్తమ ప్రతిజ్ఞ వాక్యాలను రూపొందించిన విద్యార్థులను ఆగస్టు 15న అభినందించాలని కలెక్టర్ ఆదేశించారు.

అన్ని కార్యక్రమాలను చదేశ నిర్మాణంలో భాగస్వాములు, చమైఇండియామైవిజన్, చస్వాతంత్ర్య దినోత్సవం 2026, అనీనేను, చకర్నూలు తదితర హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అధికారులు తమకు నిర్దేశించిన ప్లాంటేషన్ లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్, పెన్షన్ల ప్రాజెక్టు మేనేజర్ హనుమాన్ నాయక్, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు సచివాలయాల జిల్లా అధికారి భాస్కర్ నాయుడు, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కృష్ణ, జిల్లాలోని ఎంపీడీవోలు, మండల స్వర్ణ గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి సోకకుండా జాగ్రత్త పడండి సురక్షితంగా జీవించండి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య కరదీపికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలల్లో విస్తృత అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆరోగ్య కరదీపికను డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డిస్ట్రిక్ లెప్రసి హెచ్ఐవి టీబి కంట్రోల్ అధికారి డా.శారదా బాయి తో కలిసి ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, సకాలంలో చికిత్స పొందేలా ప్రజలను చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా అధికారులను ఆదేశించారు.అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రెండు నెలల పాటు జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, ప్రారంభ దశలో చికిత్స, లైంగిక సంబంధ వ్యాధుల నివారణ తదితర అంశాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలకు హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షలను ప్రోత్సహించి, తల్లి నుంచి బిడ్డకు సంక్రమణను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. 1097 జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన వారు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రెండు నెలల పాటు వారానికి ఒక ప్రత్యేక అంశాన్ని తీసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సరైన అవగాహనతో అపోహలు మరియు వివక్షను తొలగించేందుకు కృషి చేయాలని తెలిపారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి..

**గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**

**దేశ ఎన్నికల వ్యవస్థపై గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**ఎన్నికల పోటీల్లో గెలిచిన హెడ్ గర్ల్ గా పి .సరయు రెడ్డి, హెడ్ బాయ్ గా ఎన్.శుభకరన్**





**నంద్యాల ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా బాబా నగర్ సమీపంలోని గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ నందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. విద్యార్థిని ,విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలిగిస్తూ వారిలో చైతన్యాన్ని నింపేలా ఓటింగ్ ను నిర్వహించారు. ఇందులో హెడ్ గర్ల్ హెడ్ బాయ్ ఎన్నికల పోటీల్లో నిలిచి ప్రచారం చేస్తూ, ఓటింగ్ లో పాల్గొనాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు ఎన్నికల పోటీలో నిలువగా హెడ్ గర్ల్ గా పి.సరయు రెడ్డి, హెడ్ బాయ్ గా ఎన్.శుభకరన్ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా గురునాథ ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి అంశంపై అవగాహన ఉండేలా తమ పాఠశాలలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. దేశ ప్రగతిని మార్పును సూచించేది ఎన్నికలు.అందువల్ల ఎన్నికల వ్యవస్థపై ఎన్నికల అధికారుల నిర్వహణపై విద్యార్థులకు తెలియజేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఇందులో పాల్గొన్న గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను, విజేతలుగా నిలిచిన హెడ్ గర్ల్ ను, హెడ్ బాయ్ కి అభినందనలు తెలిపారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ కమిటీలు - పులి కుంట్ల గోపి



**బండి ఆత్మకూరు, ఆగస్టు 11,( రిపబ్లిక్ న్యూస్):-** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా ఇన్చార్జి పులిగుంట్ల గోపి తెలిపారు. మంగళవారం స్థానిక రాఘవేంద్ర హైస్కూలు సమావేశ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇప్పటివరకు గ్రామాల్లో ఎంఆర్పిఎస్ జెండా దిమ్మెలు అన్ని సంపూర్ణంగా పూర్తి చేసుకొని సెప్టెంబర్ 9న పార్టీ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గ్రామ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం జరగనున్నట్లు ఆయన తెలిపారు. అప్పటిలోగా ఇంకా పూర్తికాని మండల, గ్రామ కమిటీలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్చార్జి శివ నారాయణ, భాష పోగుల, దర్గయ్య, మండల ఇన్చార్జి మదనపల్లి బుజ్జి, ఎంఎస్పి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహానంది, సంజామల మండలం స్పెషల్ ఇంచార్జ్ పూల వెంకట సుబ్బన్న, మహిళా సమైక్య మండల నాయకురాలు సింగిరాల ప్రభావతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డాకుల శివ, ఎంఎస్ పి మండల అధ్యక్షుడు అడ్డాకుల సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భూటాన్ అంతర్జాతీయ 'గోల్ఫ్ షాట్ బాల్' పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా విద్యార్థులు





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్):**
భూటాన్ దేశంలో ఆగస్టు 23 నుండి 27 వ తేదీ వరకు జరగనున్న అంతర్జాతీయ 'గోల్ఫ్ షాట్ బాల్' గేమ్స్ పోటీలకు నంద్యాల జిల్లాకు చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వారు భూటాన్ వెళ్లనున్నారు.

**ఎంపికైన విద్యార్థుల వివరాలు:**1.కుమారి జగదీశ్వరి: 9వ తరగతి, ఎం.జి.పి.ఎ.పి బి.సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్), నంద్యాల.2.మిస్టర్ ఎన్. తేజా నాయక్: 10వ తరగతి, కాకతీయ హైస్కూల్, కలవబుగ్గ.

**ఆర్థిక సహాయం & ప్రోత్సాహం:**ఈ అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు అయ్యే ప్రయాణ ఖర్చులు మరియు ఇతర చార్జీల నిమిత్తం ఒక్కో విద్యార్థికి రూ. 50,000 (యాభై వేల రూపాయల చొప్పున) ఆర్థిక సహాయం (ఫైనాన్షియల్ సపోర్ట్) అందించడం జరుగుతోంది.అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా మరియు రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేసేలా రాణించాలని కోరుతూ ఈ విద్యార్థులకు జిల్లా అధికారుల మరియు పాఠశాల ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నందీశ్వర సదనం వసతి గృహ నిర్మాణాలకు దాతల వితరణ





**మహానంది, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్)**మహానందిలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వర సదనం వసతి గృహాల్లో భాగంగా హైదరాబాద్ నగరానికి చెందిన సుబ్రహ్మణ్యం, సంధ్యారాణి దంపతులు సూట్ రూమ్ నిర్మాణం కోసం మంగళవారం రూ. 15 లక్షల చెక్కును అందించినట్లు ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహానంది క్షేత్రంలో భక్తుల సౌకర్యం కోసం నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహాల నిర్మాణం కోసం సహకరించాలని కోరుతూ హైదరాబాద్ లో కలిసినట్లు అధికారులు పేర్కొన్నారు. వారితో పాటు కూకట్ పల్లి కి చెందిన సన్నిధి సురేష్ బాబు, లతా దేవి దంపతులు రూ. పది లక్షల్లో భాగంగా మొదటి విడతగా రూ. 2.5 లక్షలు చెల్లించినట్లు ఈఓ శ్రీనివాసరెడ్డి చెప్పారు. దాతలకు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఏఈఓ ఎరమల మధు, ఉప ప్రధాన అర్చకులు మూలస్థానం శివ శంకర శర్మ, ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, అర్చకులు మణికంఠ శర్మ పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com